# డొక్కు సైకిల్

ఎ.ఎస్. రాజశేఖర్



మోహన్ బాధపడుతున్నాడు. అవమానంతో మనసు కుతకుతలాడుతోంది. విసుగ్గా అటూ, ఇటూ పచార్లు చేస్తున్నాడు.

"అబ్బ...ఎప్పుడమ్మా నాన్న వచ్చేది?" విసురుగా ప్రశ్నించాడు.

"ఆఫీసు నుండి రావాలి కదరా! అయినా అంత అర్జెంట్ పనేమిటి?" వంటింట్లోంచి అడిగింది మీరాబాయి.

ఏం బదులు చెప్పకుండా అలానే పచార్లు చేయసాగాడు.

మోహన్‌కు పదిహేడేళ్లు. ఇంటర్ సెకండియర్. టీనేజర్స్‌లో ఉండే ఉత్సాహం పాలు కొద్దిగా ఎక్కువ. పైగా కొద్దిగా అందగాడు, తెలివైనవాడవటంతో గర్ల్‌ఫ్రెండ్స్ కూడా వున్నారు.

ఇపుడా ఫ్రెండ్స్‌లోని ఓ అమ్మాయే మోహన్‌ను అవమానపర్చింది. అవమానమంటే పెద్ద ఇన్సల్టేమీ కాదు.

మోహన్ కాలేజీకి పాత సైకిల్ మీద వెళతాడు. ఆ సైకిల్‌ను "డొక్కు సైకిల్" అని నలుగురిముందూ రమ కామెంట్ చేసింది. ఆ కామెంట్‌కు మిగతా వాళ్లందరూ నవ్వారు. అదిగో అప్పట్నించీ ఎగిరెగిరిపడుతున్నాడు.




### పసుపువచ్చ రంగు ధోవతులు ఒకటి కొంటే రెండు ఉచితం

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు. రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్లుండరాదు. కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదేతుది నిర్ణయం

## 12-2-'90 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం. బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేక పోయాం లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహపడక మళ్ళీ ప్రయత్నించండి

– ఎడిటర్

**ఓయ్! సి. ఐ.ఏ. ఏజెంటూ! నువ్వు దిగిపోయి నీ కుర్చీ నాకిచ్చు!**

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ!

"ఇంకెక్కడి కుర్చీ బాబూ! మొన్న ఎన్నికల్లో కర్సయ్ పోయిందిగా?"

– కె. ఎన్నార్ నమ్మి (పెనుగొండ)

★ రు. 15 బహుమతి పొందిన రిపార్టీ!

"సారీ బ్రదర్! నా కుర్చీకి కాళ్ళు తీసేశారు!"

– బోలెం సత్యనారాయణ (చిన ఓగిరాల)

మరికొన్ని వాగ్బాణాలు

"ఓటరు మహాశయుల తీర్పు మరోలా వుంది మరి!"

– ఎస్ శ్రీనివాసమూర్తి (నెల్లూరు)

కుర్చీకి 'అమెరికన్' నల్లులున్నాయి జాగ్రత్త!

– జి వి ఎస్ పద్మావతి (తణుకు)

లక్కీ పేర్లు:

కె వి లక్ష్మణరావు (మానేపల్లి), కె మురళి (ఏటూరు నాగారం), ఎన్ శ్రీనివాస కళ్యాణి (హుబ్లి), ఎన్ శ్రీనివాసరావు (పొదిలి), దేవులపల్లి రమ (కాజీపేట), సాహితి (మద్రాసు), కె జనార్దన్ ( వికారాబాద్), కాశీ (తణుకు), ఎం ఎస్ నాయుడు (బందరు కోట), దలసరి వెంకటరత్నం (విశాఖపట్నం)

"అలా పూర్కే తిరిగేబదులు కూర్చుని చదవొచ్చుకదా!" అక్కడే కూర్చొని లెక్కలు చేస్కొంటున్న తమ్ముడు ఫణి అన్నాడు.

"నోరు మూసుకొని నీ పనేదో నువ్వు చేస్కోవోయ్." అంటుండగా ఉస్సురు మంటూ లోనికి వచ్చాడు రామారావ్.

రామారావ్ ఓ సాధారణ ప్రభుత్వోద్యోగి. బ్రతుకు బండిని కొద్దిగా తక్కువ స్పీడ్‌లో నడుపుతున్నాడు. కొడుకు కాలేజీ చదువులకొచ్చాడని తను ఖరీదైన ప్యాంట్, షర్ట్స్ తగ్గించి కొడుకుకు మంచి బట్టలు కొనిచ్చి, వాటిలో దర్జాగా మెరిసిపోయే కొడుకునుచూసి పొంగిపోయే అల్పసంతోషి.

అలాంటివాడి కడుపున చిరంజీవిలా షూస్, బాలకృష్ణలా కాస్ట్యూమ్స్, శోభన్‌లా రేమాన్ కళ్లద్దాలు ధరించాలని తహతహలాడే సుపుత్రుడు మోహన్. అఫ్‌కోర్స్ వయసు, ప్రభావం

"నాన్నా! రేపట్నించి నేను కాలేజికెళ్లను" విసురుగా చెప్పాడు మోహన్.

"అదేమిట్రా! ఏదన్నా సైక్కా!" తెల్ల చొక్కాను జాగ్రత్తగా స్టాండ్‌కు తగిలిస్తూ అడిగాడు రామారావ్.

"కాదు. ఆ డొక్కు సైకిల్‌మీద నేను కాలేజీకెళ్లను" కోపంగా జవాబిచ్చాడు.

అయితే క్రొత్త సైకిల్ కావాలన్న మాట. అప్పట్నుంచి "నాన్న ఎపుడు వస్తా రమ్మా!" అని అదేపనిగా అడుగుతుంటే వీడికి హఠాత్తుగా ఇంతప్రేమ పుట్టుకొచ్చిందేమిటా! అనుకొన్నాను.

ఇదన్నమాట సంగతి, కోపంగా వంటింట్లోంచి వస్తూ అంది మీరాబాయి.

"ఆ - ఆ సైకిల్ త్రొక్కితే తెల్లుస్తుంది...." ఇంకా ఏదో చెప్పబోతున్న మోహన్‌ను ఆపాడు రామారావ్.

"నువ్వు కాఫీ తెచ్చేదేవన్నా వుందా!" అని భార్యను లోపలికి పంపాడు.

"ఇపుడుండే సైకిల్‌కేమొచ్చిందిరా! బానే వుందిగా!" నిదానంగా వాలుకుర్చీలో కూర్చొంటూ అడిగాడు.

"సవాలక్ష రోగాలు దానికి. ముందు టైర్ పంచర్ బాగుచేయిస్తే వెంటనే వెనుక టైర్‌కు. బ్రేకులు సరిచేయిస్తే బెల్ పోతుంది. తొక్కుతుంటే రైలింజన్‌లా చప్పుళ్లు.

క్రొత్త బి.ఎస్.ఏ. కావాలి" ఉక్రోషంగా చెప్పాడు.

మోహన్ వుక్రోషం చూసి నవ్వొచ్చింది రామారావ్‌కు. అసలు ఈ కాలం పిల్లలే అంత. చెప్పేది పూర్తిగా అర్థం చేసుకోరు. తాము చెప్పేదే 'రైట్' అంటూ, తల్లిదండ్రుల్ని సతాయిస్తుంటారు.

కొద్దిగా తిడితేచాలు. "నామీద మానాన్నకు శత్రుత్వం" అనో "మా అమ్మ రాక్షసి" అనో భావిస్తూ అనుక్షణం ఘర్షణలకు దిగుతుంటారు. వీళ్లను మంచి మాటలతోనే దారికి తేవాలి.

"సరేరా కన్నా! క్రొత్తదే కొందాం. నెల మధ్యలో ఎలా చెప్పు. ఫస్ట్కు జీతం రాగానే కొందాం. సరేనా!" పసిపిల్లాడు తాయిలం కోసం ఏడిస్తే వాడిని బుజ్జగిస్తున్నట్లుగా చెప్పాడు.

"ఊ" అనేవాడే కానీ ఓ ఆడపిల్ల. అందునా కమల్హాసన్లాంటి స్ట్రైకర్లున్న తనను తన ఫ్రెండ్స్, వాళ్ల ఫ్రెండ్స్ ముందు 'డొక్కు సైకిల్' అని హేళన చేస్తుందా!

"ఉహు. రేపే కావాలి. లేకపోతే కాలేజీకెళ్లను"

"వెళ్లకపోతే ఏట్లో దూకు. చదువుకోకపోతే భ్రష్టుపట్టేది నువ్వుకానీ మేం కాదు. మీరు వాడు అడిగిన ప్రతిదానికీ తలాడించబట్టే ఇలా తయారయ్యాడు. ఆ సైకిల్కే మైందట? గీతకు పెళ్లిచూపులకు ఓ పట్టుచీరైనా కొనాలని నాలుగు నెలల నుండీ అనుకొంటున్నాను. కుదరట్లేదు. వీడికి షోకులు కావల్సొచ్చాయి." అంది మీరాబాయి.

"ఔను. గీత ఎక్కడికెళ్లింది?" కాఫీ తాగుతూ అడిగాడు రామారావ్.

"వాళ్ల స్నేహితురాలొచ్చి, గుడికి పిల్చి తెళ్లింది. ఈపాటికి వస్తూ వుంటుంది" చెప్పింది.

"ఎందుకు కుదరదు? నాకు క్రొత్త బి.ఎస్.ఏ. కావల్సిందే! అందరూ డొక్కు సైకిల్ అని నవ్వుతున్నారు" కోపం, బాధ మిళితమైన స్వరంతో అన్నాడు మోహన్.

తన బాల్యం గుర్తొచ్చింది రామారావ్కు. తను ఇంటర్లో వున్నప్పుడు తను ఎప్పుడూ హవాయి చెప్పులే వేస్తాడని "హలో హవాయి" అని క్లాస్మేట్ మాధవి నిక్నేమ్ పెడితే రాత్రి తండ్రి దగ్గర వాదించి మరీ షూస్కొన్న సంగతి వైనం గుర్తొచ్చింది.

ఈ టీనేజ్ అనేది అటు పూర్తిగా పరిపక్వంకాని, మరీ బాల్యంకాని వయసు. పెద్దవారైతే వివరాలు చెపితే అర్థం చేస్కొంటారు. చిన్నవారైతే కొద్దిగా భయపెట్టి చెప్పవచ్చు. ఎటూకాని ఈ టీనేజ్ వారితోనే గొడవ.

"నేను కొనివ్వనని అనడంలేదు కదరా! నువ్వడగక మునుపే నేనే క్రొత్త సైకిల్ కొందామనుకొంటున్నాను.

నువ్వు చెప్పింది నిజమే! మొన్న ఓసారి వేసుకెళ్లా! బాగాలేదు. క్రొత్త సైకిల్ కొందాం. ఫస్ట్ తారీఖు సాయంత్రమే కొందాం" అన్నాడు రామారావ్.

"అయితే నేను ఫస్ట్నుండే కాలేజీకెళతాను" మొండిగా చెప్పాడు మోహన్.

"అలాగంటే ఎలారా బుజ్జీ! నీ తర్వాత ఇంకా ఇద్దరున్నారు. పెళ్లిచేయాల్సిన అక్కయ్యుంది. పెద్దాడివవుతున్నావ్. కొంచెం అర్థం చేసుకో!" బుజ్జగిస్తూ అన్నాడు.

మరో తండ్రి అయితే ఈ పరిస్థితుల్లో కొడుకును తిట్టడమో, తన్నడమో చేసి తనకూ, కొడుకుకూ పెద్ద కమ్యూనికేషన్ గ్యాప్ సృష్టించుకొనేవాడు. కానీ రామారావ్ చిన్నతనం నుండీ వివిధ రకాల మనస్తత్వాలు పరిశీలిస్తున్నందువల్ల ఏ విధంగా చెబితే కొడుకును సముదాయించవచ్చో బాగా తెల్సు.

"మీరేమిటండీ వాడిని మరీ అందలమెక్కిస్తున్నారు. ఆ సంజాయిషీ చెప్పినట్లు వాడికి భయపడటం ఏమిటి? సైకిల్ కొనిచ్చేది లేదు. అంతే." ఖరాఖండిగా తెగేసి చెప్పింది మీరాబాయి.

ఆ సంసార రథం దొర్లేందుకు ఆమె కూడా ఓ చక్రమే మరి. ఇపుడు సైకిల్కొని తగలేస్తే రేపు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కోవాలో బాగా తెల్సు. అందుకే అంత తెగేసి చెప్పింది.

"అయితే నేను కూడా సైకిల్ వచ్చాకే కాలేజీకెళ్లేది" తనూ గట్టిగా అన్నాడు మోహన్. అతనికింకా "డొక్కు సైకిల్" అన్న రమ మాటలు, నవ్వులూ వినబడుతూనే వున్నాయి మరి.

"అబ్బ ఇద్దరూ తగ్గరు. నువ్వూర్కో మీరా! ఆ సైకిల్ మార్చాల్సిందే. వాడన్నది కూడా నిజమే! నేనేదో తిప్పలు పడతాగా!" అంటూ లేచి షర్ట్ అందుకున్నాడు రామారావ్.

"ఎక్కడికి? సైకిల్ కొనిచ్చేందుకా ముద్దులకొడుకుకు" ఎకసెక్కంగా ప్రశ్నించింది మీరాబాయి.


"తప్పదు. బిడ్డలను కన్నంత మాత్రాన సరిపోదు. వారి అవసరాలు కూడా తీర్చాలి తల్లిదండ్రులు నాకు తెల్సిన ఓ సైకిల్ షాప్ వుంది. అప్పుగా సైకిల్ ఇస్తాడేమో కనుక్కొంటా!" బరువుగా అంటూ షర్ట్ వేస్కొన్నాడు రామారావ్.

"నువ్వు తెల్లబట్టలు మానేయి నాన్నా! మా ఫ్రెండ్స్ అందరూ "మీ నాన్న ఎందుకు రంగుల షర్ట్సు వెయ్యకుండా ఎప్పుడూ దిష్టిబొమ్మలా తెల్లబట్టలేస్తారు?" అని నన్ను అడుగుతున్నారు.

మొన్న ఆ రవిగాడు నువ్వెళుతుంటే "దిష్టిబొమ్మ" అని వెనుకనుండి అరిచాడు. నాకు సిగ్గేస్తుంది" పసితనం అమాయకతతో చెప్పాడు ఫణి.

"చంపుతా వెధవా! నాన్నకే సలహాలా, మీ ఫ్రెండ్స్కు చర్మం వలుస్తానని చెప్పు" కోపంగా అన్నాడు మోహన్.

"వాడినేం అనకురా మోహన్. పసితనం. అర్థంకాదు" అని ఫణికేసి తిరిగి "చూడు బంగారూ!" ఎవరో ఏదో అన్నారని మనం మన పద్ధతులను, వ్యక్తిత్వాన్ని మార్చుకోకూడదు. చిన్నప్పట్నించి నాకు తెల్లబట్టలే అలవాటు. ఇపుడు మీ ఫ్రెండ్స్ ఏదో అన్నారని తెల్లబట్టలు వేయడం మానేసాననుకో! రేపు ఇంకో వ్యక్తి ఇంకేదో అంటాడు. మీ ఇల్లు చిన్నదే! నువ్వు నల్లగా వున్నావే! అంటాడు. మనం ఇల్లు పెద్దది కొనలేం కదా! నేను



నల్లగా వున్నవాడిని తెల్లగా కాలేముకదా!

కాబట్టి ఎవరో ఏదో అన్నారని మనం బాధ పడకూడదు, షర్ట్ బటన్స్ పెట్టుకొని చెప్పాడు రామారావ్.

"సరే నాన్నా!" బుద్ధిగా తలూపాడు ఫణి.

"నీకు చిన్న కథ చెబుతా విను. మహాత్మాగాంధీ ఎంత గొప్పవాడో నీకు తెల్సుకదా! ఆయన నూలుతో వడికిన బట్టలే వేస్కొనే వాడు. అది కూడా పంచె, పైన ఓ నూలు టవల్ మాత్రమే."

ఓసారి లండన్‌కు చర్చలకు వెడితే ఆయనను చూసి "వీడా మీకు స్వాతంత్ర్యం తెచ్చి పెట్టేది. అర్ధనగ్నసన్యాసి" అని బ్రిటిష్ నాయకుడెవడో హేళన చేశాడట. కానీ అదే నిరాడంబరజీవే బ్రిటిష్‌వారి గుండెల్లో నిద్రపోయాడు. మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చాడు.

ఇపుడు చెప్పు. ఎవరో ఏదో అన్నారని గాంధీ తను నమ్మిన ఖాదీ బట్టలను వదిలి ప్యాంట్, షర్ట్ వేసుకొన్నాడా! గాంధీనే కాదు. గొప్ప గొప్ప మహానుభావులంతా విమర్శలను లెక్కచేయలేదు, కళ్లు విప్పార్చుకొని వింటున్న కొడుకు ఫణి బుగ్గలు నిమురుతూ కధ ముగించాడు రామారావ్.

## డొక్కు సైకిల్

"నేను వెళ్లొస్తాను మీరా!" అని భార్యకు చెప్పి కదిలాడు.

"నేను సైకిల్ రేపటికల్లా తెస్తా కానీ - కాస్త శ్రద్ధగా చదువుకోరా మోహనా! పరీక్షలు వస్తున్నాయి. శ్రద్ధగా చదివితే కానీ ఫస్ట్‌క్లాస్ రాదు" మృదువుగా చెప్పి బైటకు నడిచాడు.

ప్రతివ్యక్తి జీవితంలో తనను తాను పరిశీలించుకోవడం ఎప్పుడో ఓసారి మొదలెడతాడు. అది కొందరి వ్యక్తుల్లో చిన్నతనంలో ప్రారంభమైతే, మరికొందరికి ఏ నడివయసులోనే ప్రారంభమౌతుంది. అఫ్‌కోర్స్. కొందరు ఆ 'పరిశీలన' అనేదే లేకుండా బ్రతికేస్తారు. అది వేరే సంగతి.

కానీ ఆ ప్రారంభం ఓ చిన్న సంఘటన ద్వారా మొదలవ్వచ్చు. పెద్ద ఉపన్యాసంవల్ల కావచ్చు. ఓ సినిమా చూసైనా కావచ్చు. ఆఖరుకు ఓ మంచి కథ చదివైనా కావచ్చు.

ఇపుడు మోహన్‌కూడా తనను తాను పరిశీలించుకోవడం మొదలెట్టాడు.

'తాను తనేం చేస్తున్నాడు. ఆఫ్టరాల్ ఓ అమ్మాయి ఏదో తమాషాగా 'డొక్కు సైకిల్' అనిందని మరునటిరోజుకల్లా క్రొత్త సైకిల్ కావాలని తండ్రిని బాధపెడుతున్నాడు. అసలు తన సైకిల్ బాగానే వుంది. ఓవర్-హాల్ చేయిస్తే చాలు. అసలు తనకు సైకిల్ లేకపోయినా ఫర్లేదు. కాలేజీకి నడిచెళ్లొచ్చు. అసలు కాలేజీ చదువేలేని వాళ్లతో తనను పోల్చుకుంటే తనే నయం.

నాన్న చెప్పినట్లు ఎవరో ఓ కామెంట్ చేశారని మనం మన పద్ధతులు మార్చుకోవడం మొదలుపెడితే ఈ లోకంలో బ్రతకలేం.

తను ఈరోజు నాన్నను సాధించి సైకిల్ కొంటాడు. రేపు అదే సైకిల్‌ను మరో మనోరమ "ఇది కూడా బాలేదు. ఓ లూనా తెచ్చుకోకూడదు హాయిగా!" అని అంటే? ఆలోచనల్లోంచి తలెత్తుతూ తనూ షర్ట్ వేసుకొని బైటకు నడవబోయాడు మోహన్.

"మళ్లీ ఎక్కడికి? సైకిల్ కొనిస్తానన్నారుగా! కూర్చొని చదువుకో!" పిల్చింది మీరాబాయి.

"ఇపుడే వస్తానమ్మా! నాన్న దగ్గరికే వెళ్లేది. నాకు క్రొత్త సైకిల్ అక్కర్లేదు. ఆ విషయమే నాన్నకు చెప్పి వస్తాను." ఆత్మవిశ్వాసంతో చెప్పి కదిలాడు. ○

బ్యాంక్ ఆఫ్ బరోడా విజయవాడ బ్రాంచి సీనియర్ మేనేజర్ శ్రీ కాజ జగన్మోహనరావు ఇటీవల పదవీ విరమణ చేసిన సందర్భంగా తీసిన వీడ్కోలు సభ చిత్రం.

